


## శ్రీ మంథా వెంకటరమణారావు

ఆమె వెనుదిరిగి గోపాలాన్ని చూసి జాలిగా నవ్వింది.

కాళ్ళెగరేసుకుంటూ పరుగు పరుగున వెళ్ళి ఆమె సన్నపాటి ఎర్రటి వ్రేళ్ళను పట్టుకొని నడక సాగించాడు గోపాలం.

"జోళ్లు వేసుకోరాదురా గోపీ"

గోపాలం ఆత్రంతో ఆమె కళ్ళలోనికి చూశాడు. ఎంత ఎత్తుందో! అంత ఎత్తెప్పుడౌతాడో తను! ఆవిడలాగౌతే ఎంతబావుంటుంది.

"ఇలా గొడుగు నీడలోకి రా".

అతనామె దగ్గరగా జరిగి ఆమె కాళ్లకు తగుల్తూ నడక సాగించాడు. ఆమె చీర కొంగు అతని చెక్కిళ్ళకు చల్లగా తగుల్తోంది.

చాలా మంచి చీర! మెత్తగా చల్లగా హాయిగా వుంది. మంచి వాసన మల్లెపువ్వుల్లా.

క్రిందికి చూస్తున్న అతని కళ్ళు ఆమె పాదాలమీద పడ్డాయి - ఎంత చక్కని పాదాలు - తెల్లగా- ఆ గోళ్ళెంత బావున్నాయి-' తను ఆడుకొనే అలుచిప్పల్లా.

ఆలోచిస్తూ వెనుకపడ్డాడు - కాళ్ళు ఇసుకమీద పడి చుర్రుమన్నాయి. మళ్ళీ పరుగు తీశాడు.

ఇంకోసారి ఆమె చిరునవ్వు; జాలిగా - ఎంత వేగంగా నడిచిపోతుంది - ఈ పెద్దవాళ్ళంతా ఇంతే-వాళ్ళకేం అంతంత లేసి కాళ్లు - తనకూ అలానే ఉంటే-అమ్మో! వీళ్ళందరి కంటె గబగబా తనూ నడుచును.

జారిపోతున్న లాగు ఎగదీసుకున్నాడు.

"ఇలా పుస్తకం ఇలా ఇయ్యి."

మారుమాట లేకుండా ఆమెకందించాడు చంకలో ఉన్న చట్రాం ఊడొచ్చిన బల్ల అట్టలేక నలిగిన పుస్తకాన్ని, అతడు - బస్తాడు బరువు తగ్గినట్లయింది.

ఇప్పుడు సులువుగా నడిచెయ్యవచ్చు. తన నడకెందుకో అంతబావుండదు - ఎప్పుడావిడంత నడుద్దామనుకున్నా రాదు. ఆవిడెంత సొంపుగా నడుస్తుంది!- ఆ కాళ్ళు లెక్కపెట్టినట్లు వాచీ ముల్లుల్లా కదుల్తాయి.

రోడ్డంతా కలియజూశాడు. ఎక్కడా మనుష్య సంచారం లేదు - పొలాల్లో ఒక కోడె, ఆవూ దగ్గర దగ్గరగా నిల్చున్నాయి- ఒక అరఫర్లాంగు దూరాన చింత చెట్టు కనొచ్చింది. రోడ్డుఇసకలో అతని పాదాలు దూరుతూ కస్సుకస్సు మని శబ్దం చేస్తున్నాయి.

ఈ ఇసకలో నడవడం చాలా సరదాగా ఉంటుంది-కాళ్లు దూరిపోతూ అప్పుడే కుట్టించిన బూరుగుదూది పరుపుమీద నడిచినట్లుంటుంది. మొన్న అన్నయ్య పెళ్ళికి ఆ వూరేదో వెళ్లినప్పుడెంతబావుంది-ఆ వూళ్లో పెద్ద సముద్రం వుంది. ఆ పెద్ద ఇసకదిబ్బలు - అక్కడలా ఆడుకుంటూ ఉండిపోతే బావుంటేది - కాని ఈ పెద్దవాళ్లంతా వినిరో! ఏం మనుష్యులో! అన్నయ్యొ ఒక్కనాడూ అక్కడ ఒక్కక్షణం ఆడుకోనివ్వలేదు. మళ్ళా ఎప్పుడు వెళ్ళడం అక్కడికి?! పెద్దవాణ్ణయాక - ఇంకా ఎప్పుడు పెద్దవడం? అమ్మో! ఈవిడెంత పెద్దవడమే-ఎన్నాళ్ళవుతుందో.

అతని ముఖాన చెమట్లు పోశాయి.

కాని ఈ ఇసకలో నడుస్తూ ఉంటే అబ్బ! ఏం వేడి - పరుగెత్తి ఆమె గొడుగు నీడలోనికి వెళ్లాడతను - ఎంత వేడైనా ఈ ఎండాకాలం ఎందుకో బావుంటుంది. ఇక్కడి మామిడిచెట్లు కింకా పెద్దకాయలు లేనేలేవు-మొన్న సూరిగాడు పట్టుకొచ్చిన కాయ లెంత లేసున్నాయి! ఆ తోటవాడికి ఏక పాతంగాల్ని ఇచ్చేస్తే కాయలన్నీ మనవేంట! మొన్న చిన్నన్నాయి పళ్ళు పులిసి అన్నం తినలేకపోయేడు - ఎందుకో పిల్లవాళ్ళు తనని రానివ్వరు వాళ్లతో - వాళ్ళ గొప్పవిలో-

మెడెత్తి ఆమె ముఖాన్ని చూశాడు గోపాలం - చెమట అక్కడక్కడ పట్టినా తెల్లగా ఉందామె ముఖం - ఆమె కనురెప్పలకాటుక కొంత చెదిరింది. చిన్న గాలికి ఆమె ముంగుర్లెగిరి కళ్ళలో పడుతున్నాయి.

ఆమెను దగ్గరగా నడచి ఆమెకు తగుల్తూ నడవసాగాడతను - ఆమె తన చెయ్యి అతని బుజమ్మీద వేసింది.


ఎంత మెత్తటి చెయ్యి - ఇంత ఎండలోనూ చల్లగా కూడా-ఉంది. ఆ చేతి వ్రేళ్లు చెక్కిళ్ళకు తగిలేందుకు మెడ ప్రక్కకు తిప్పాడతను. సున్నితంగా మల్లెపువ్వుల్లా తగిలేయవి.

చింతచెట్టు దగ్గరకొచ్చింది. పెద్దనీడ - అక్కడ కాసేపాగితే బావుణ్ణనిపించిందతనికి - రోజూ అలానే ఆగుదామనుకున్నా, ఆవిడతో చెప్పడానికతనికెందుకో ఇష్టంలేదు - జోళ్లెందుకు వేసుకోలేదంటుంది.

చింతచెట్టునీడలోంచి నడచి పోతున్నారిద్దరూ - అతను వేగం తగ్గించి వెనుకపడ్డాడు - ఆమె ఆగి వెనుదిరిగి ఇంకోసారి నవ్వింది - అతను ముఖం దించుకున్నాడు.

చెట్టుగాలి చల్లగా కొడుతోంది. ఎంతో హాయిగా ఉందతనికి - అక్కడ తన చిన్న మంచం వేసుగొని పడుక్కుంటే ఇట్టే నిద్ర పట్టేస్తుంది. ఈ పెద్దవాళ్ళతో అన్నీ చిక్కులే. సరిగా పడుక్కోనివ్వరు. ఆడుకోనివ్వరు తిండి తిననివ్వరు. ఇలానే - వాళ్ళు మాత్రం ......అన్నాయి బాగా ప్రొద్దెక్కే నే కాని లేవనే లేవరు- వాడికి పొద్దున్నే తినడానికేదన్నా ఉండాలి - మధ్యాహ్నం భోజనంలోకి తప్పకుండా చేపలుండాలి - ఎన్ని చేపలున్నా వాడికి చాలవు. ఇస్తే తినేస్తాడు - మొఖానికేవేవో మంచి మంచి వాసనవన్నీ రాసుకుంటాడు - గమ్మత్తు గమ్మత్తయిన బట్టలు - కాళ్లకి మెత్తటి జోళ్ళు - పెద్ద దొరలా తయారవుతాడు - ఒదినా వాడూ సినిమాకి వెళ్లిపోతారు, - తనున్నానని కూడా జ్ఞాపకం ఉండదు. సాయంత్రం ఆ ఘుసుమంచీ రాగానే మళ్ళా తినడానిక్కావాలి - అబ్బ! అలా వుంటే ఎంత బావుంటుంది.

మెత్తటి చెయ్యి అతని తల నిమిరింది తలెత్తి చూశాడతను - ఆమె అతని కళ్ళలోకి సాదరంగా చూస్తోంది. తల దించుకున్నాడతను.



ఈసారి ఆమెకు మరింత దగ్గరగా వెళ్లి కూర్చుకొని నడవసాగాడు - కొంత దూరం పోయాక ఓసారి వెనక్కి తిరిగి చూశాడు - ఇంకా ఆ చింతచెట్టు దాని నీడ ఉన్నాయి - దానిగాలింకా తనకు తగుల్తోంది - వేస్తున్న ప్రతిఒక్క అడుక్కీ ఆ చెట్టూ, ఆ నీడా చిన్నవై పోతున్నాయి.

స్కూలు మెట్లెక్కాక ఆమె చేతి (వేళ్ళు) వదిలాడతను - స్కూలు ఖాళీగానే ఉంది - మగా ఆడా కలిసి అయిదారుగురిలా ఉంటారు పిల్లలు.

ఆమె ననుసరిస్తూ ఆమె క్లాసుగదిలోనికి వెళ్ళి ఒక మూలకున్న బెంచీమీద కొసకు కూర్చున్నాడు - ఆమె గది వదిలి ఎక్కడికో వెళ్ళింది. ఎదురుగా ఉన్న నల్లబల్లని, ఆవిడ కూర్చుండే కుర్చీనీ దానిముందున్న టేబిలునీ చూస్తూ కూర్చున్నా డతను - పొద్దున్న కొత్త మాష్టారేసిన గుణకారం లెక్క ఆ నల్లబల్లమీద ఇంకా ఉంది - టేబులుమీద ఒక చిన్న బెత్తాం.

ఒక్కడూ అక్కడ కూర్చుంటే ఎందుకో గుండె వేగంగా కొట్టుగొంటోం దతనికి. ఏదో భయంగా కూడా అనిపిస్తోంది. గుణకారం లెక్క నింకోసారి చూశాడు. తనా లెక్క చెయ్యలేదు - అతని ముఖం ముకుళించుకుపోయింది. ఆవిడే ఆ లెక్క వేసుంటే ఎంత బావుణ్ణు. ఏడుపొస్తున్నట్టయిం దతనికి. ఏడవాలనిపిస్తోంది కూడా.

ఆ కొత్త మాష్టార్ని చూస్తే ఏదోలా అనిపిస్తుంది - ఆ మాష్టారు లెక్క వేస్తూ ఉంటే అతని ప్రక్కను నిలబడి అందర్నీ చూస్తూ చిన్న నవ్వు నవ్వుతున్న ఆమెను చూసేసరికి ఎందుకో కోపం వచ్చిం దామెమీద - ఏదో పోగొట్టుకుంటున్నట్టు కూడా ఐంది.

గది నాలుగు మూలలా చూసి, చిరికిగా లేచివెళ్ళి ఆ లెక్కని పత్తువతీరా చేతులతో చెరిపి పారేసేడు. అతని ధైర్యానికి తనకే ఆశ్చర్యం వేసింది. ఒక్కరోజు కూడా కూర్చున్న బెంచీమీదనుండి లేవడానికే ధైర్యం కావలసి వచ్చేది.

వెనుకనుంచి మెత్తటి చెయ్యి బుజంమీద పడింది. ఉలిక్కిపడి వెనక్కి తిరిగాడు. ఆవిడ దగ్గరగా నిల్చొనుంది. తను చేసిన పని చూసిందేమో. చూస్తే చూడనీ. ఆవిడ తనపని చూసినందుకు తనకి సిగ్గువెయ్యలేదు.

"మాడు - ఈనీళ్లు తాగు" - గ్లాసుతో నీళ్ళందించిం దావిడ.

ఆమె కళ్ళలోకి చూశా డతను. ఆమె నవ్వుతోంది చిలిపిగా.

నీళ్లు త్రాగుతూఉంటే చీరకొంగుతో అతని నుదుటి చెమట తుడిచిం దావిడ. గ్లాసును ఆమె కందించి పోయి తన స్థానంలో కూర్చున్నా డతడు తిరిగి - ఆమె గ్లాసు టేబిలుమీదుంచి తన కుర్చీలో కూర్చుం దాలోచిస్తూ.

తల దించుకొనికూర్చున్నాడు గోపాలం - ఆమె తనతోకూడా ఆ గదిలో ఉండడం ఎంతో ధైర్యంగా ఉంది. తలదించుకొనే సన్నగా ప్రక్కనుంచి చూశా డామెను - ఆమె అతనివేపే చూస్తోంది. ఎంతో సిగ్గు వేసింది తనకి. ముఖం ఎర్రబారింది. ఆవిడ బట్ట లెంత బావున్నాయి - తను మురికిబట్ట లేసుకున్నా ఏవీ అనుకోదు - తన్ను తాకితే ఆ కొత్తబట్టలు మాసిపోతాయన్న ఇదికూడా లేదావిడకి.

ఒడి రెండోగంటలో పిల్లలంతా ఒక్కొక్కరే రావడం మొదలెట్టారు.

ప్రక్క హోటల్ ప్రొప్రయిటర్ - తన ఆస్పత్రికి రావడం చూడంగానే ఒక డాక్టరు అన్నాడు. "అరే ... మీారే వచ్చేశారే...నాకు బలే తలనొప్పిగా వుంది, అంచేత కాస్త కాఫీ పుచ్చుకుందా మని నేనిప్పుడే మీా హోటల్ కు బయలుదేరబోతున్నా"

"అరె...అలాగా ... నాకు కూడా బలే తలనొప్పిగా వుందండీ. మీారేమైనా మందిస్తారేమో నని ఇప్పుడిక్కడికి వస్తున్నా" అని జవాబిచ్చాడు హోటల్ ప్రొప్రయిటర్.

"మహేష్"

# చిల్లంగి

పైన చెప్పుల చప్పుడైంది. కొత్త మాష్టారు గబగబ నడుస్తూ వచ్చారు.

అన్నాయిలాగే ఉన్నాడతనూను. కాని నొక్కునొక్కుల జుత్తూ అదీ బాగున్నాడు. అతడు రాగానే గదంతా సెంటు వాసన గుమ్మని కొట్టింది.

ఆవిడ కుర్చీనుండి లేచింది. చిన్న నవ్వు నవ్వుతూ నమస్కారంచేసి ప్రక్కకు తప్పుకుంది. అతడు ప్రతి నమస్కారం చేస్తూ అన్నాడు—

"ఎందుకు? కూర్చోండి - కూర్చోండి"- అని.

ఆమె అంది తెల్లటి పలువరస వెలికుస్తూ చిన్ననవ్వుతో - "ఫరవా లేదు" - అని. ఇద్దరూ కూర్చోలేదు. నిల్చొనే మెల్లగా ఏవేవో మాట్లాడుకున్నారు. ఆవిడంటున్న ప్రతిమాటకీ అతడు నవ్వే.

మూడోగంట కొట్టగానే గది వదిలిపెట్టి అతడు వెళ్ళిపోయేడు - ఒక పెద్ద బరువు తగ్గినట్టయింది గోపాలానికి. ఆమె చెప్తున్న పాఠంలో ఒక్క పదంకూడా అతని మనస్సుకి పట్టలేదు-విడుపుగంట కొట్టడం అతనికి వినిపించలేదు. అంతా లేచివెళ్ళిపోతూ ఉంటే అతని కాశ్చర్యంవేసింది—

గదంతా ఖాళీ అయింది.

ఆవిడ గొంతుక వినిపించి ఆతడు తలెత్తాడు.

"గోపీ - ఇంటికి పోదాం పద."

అదే చిరునవ్వు ఆమె పెదాలమీాద.

కారణం లేకుండా ఎందుకో అతని మనస్సు బరువుగా ఉంది. ఆవిడతో ఏదో చెప్పా లనిపిస్తోంది. ఏవిఁటి చెప్పడం?

దగ్గరగావచ్చి పలకా పుస్తకం అందుకుం దావిడ. ఆమె వ్రేళ్ళతని చేతి నందుకున్నాయి - ఆమె వంట్లో కలిసిపోయినట్లయిందతనికి. ఆ చేతిమీాద తలపెట్టుకుని నిద్రపోతే ఎంత బావుంటుంది? కాని ఎందుకో అతని మనస్సు బరువుగా ఉంది. ఏదో చెప్పా లనిపిస్తోం దావిడతో.

బయట చెప్పుల చప్పుడైంది - కొత్త మేష్టారు వచ్చేరు గదిలోనికి.

రాగానే గోపాలంవేపు అదోమాదిరిగా చూస్తూ అన్నాడతను - "ఎవళ్ళి అబ్బాయి?"

మనిషి బాగున్నా గొంతు బొంగురుగా గాడిదగొంతులా ఉందనిపించింది గోపాలానికి.

తానెవడైతే అతని కెందుకో - ఏవిఁటా అడగడం - అంత మర్యాదా లేకుండా! అబ్బాయిట! అబ్బాయి! అబ్బాయేఁవిటి - తన పేరు తెలియకపోతే ఊరుకోవాలి - ఏఁవీ కానివాడిలా అబ్బాయిట. అబ్బ! ఎంత గొప్ప. ఆవిడ ముద్దుకొడుకుని నేను, నువ్వెవడివి ఫో - అని ధీమాగా తనంటే - అప్పుడు తెలుస్తుంది తన సంగతి.

ఆమె అతని చెయ్యి వదలకుండానే అంది చిరునవ్వుతో - "మా గోపీ-మా వీధిలోనే వీళ్ళ ఇల్లు"—

ధీమాగా నిల్చున్నాడు గోపాలం.

"మా గోపీ!" అని అవి డంది. తనకు తెలుసు. ఏవిఁ టనుకున్నాడో తన సంగతింకా!

మాష్టారు నవ్వుతూ అన్నారు - "వీా వీధేం - కేపట్నుంచి మా వీధి కూడాను - ఒస్తా" అతను వెళ్ళిపోయేడు.


అతనామె కళ్ళలోకి చూసిన చూపు ఎంతో ఏహ్యంగా తోచింది గోపాలానికి.

చింతచెట్టు దగ్గరకు రాగానే తలెత్తిచూసేడతను. ఆమె మెత్తటి వ్రేళ్ళ మధ్య అతని చెయ్యి ఉయ్యాలలా ఊగుతోంది - సూర్యుడు ఎర్రగా రక్తపు బుడ్డీలా కొండలోకి దిగిపోతున్నాడు.

చింతచెట్టునీడ పొలాల్లోకి పడుతోంది. ఎండ బాగా చల్లబడింది.

ఇప్పుడు కాళ్ళు చురకవు - బాధలేదు. ఇసుకలో మెల్లిగా నడవొచ్చు, దాంట్లో కాళ్ళు కూరుస్తూ. ఇంటిదగ్గర చిన్న చెల్లి వాటికి కుర్చీ తయారుగా వుంచి తనకోసం చూస్తూఉంటుంది బస్సుఆటకి. ఈవేళ తను డ్రయివరుగా ఉంటాడు - ఏడుస్తే ఏడవనీ రోజూ ఇలా నే ఏడుస్తూ గమ్మత్తు చేస్తుంది. రోజూ అదే డ్రయివరు - ఇవాళ తను ఎకాయెకీని విజనారంనుండి బొబ్బిలి వరకూ నడుపుతాడు. ఇంటికి వెళ్ళగానే డ్రయివింగ్ సీట్ లో కూర్చొని 'బస్సు' స్టార్ట్ చేసేస్తాడు - నడుస్తున్న బస్సు ఎవళ్ళూ దిగలేరుకదా!

ఇల్లు దగ్గరపడింది. తలెత్తి ఆమె ముఖం

లోనికి చూశాడతడు. ఆవిడేదో తీవ్రంగా ఆలోచిస్తూ నడుస్తోంది. తనవేపు చూడనే లేదు. ఆమె రెప్పలు బరువుగా దూరపు కొండల్ని చూస్తున్నాయి - తనున్నట్టే జ్ఞాపకంలేదు ఆవిడకి!

ముఖం త్రిప్పుకొని శూన్యంగా తన ఇంటివేపు చూశాడు - చిన్న చెల్లి అప్పుడే వీధి వరండామీద కుర్చీ బోరగిల్లా పెట్టి డ్రయివింగ్ సీట్లో కూర్చుంది. "పోయి - పోయి" అ హారను కొడుతూ నోటితో - దానికేకలు వినిపిస్తున్నాయి తనని చూడగానే-

"గోపన్నాయి - వేగం - వేగం - ఆలశ్యం చేసేవంటే బస్సు తప్పిపోగలదు జాగర్తా"-అంటూ-

ఇంటిముందాగాడు గోపాలం - ఆవిడ కూడాను. తలెత్తి ఆమె ముఖంలోకింకో సారి చూసేడతడు. ఈసారి ఆశాభంగం కలగలేదు. ఆమె అతనివేపే చూస్తోంది.

తెలియనిదేదో మాట్లాడా లనిపిస్తోందతని కామెతో - ఏం మాట్లాడాలో అతని మనస్సు కొంచమైనా సహాయపడలేదు. ఆమె చెయ్యివదుల్తూ చిన్న గొంతుకతో అన్నాడు. "అమ్మగారూ"

"ఏంరా గోపీ"-ఆత్రుతగా అందామె.

అతని గొంతుక ఇంకా తగ్గిపోయింది. తల దించుగొని అన్నాడు.

"రేపుకూడా పిలుస్తారా!"

ఆమె చిన్నగనవ్వి నవ్వి, అతని చెక్కిళ్ళని వ్రేళ్ళతో నొక్కి పుస్తకం పలక అతని కందించి వెళ్ళిపోయింది.

చిన్న చెల్లి కేక పెడుతోంది.

"పోనీలే - నువ్వివాల డ్రయివరుగా వుండు-దానికేనా అలా ముఖం పెట్టేసేవు."

గోపాలాని కాడాలనిపించలేదు - గేటు ముందలానే నిల్చొని వీధికొసనున్న ఆమె ఇంటివేపు చూస్తూ నిల్చున్నాడు.


* * *

చింతచెట్టు దగ్గర కొచ్చింది.

కాళ్లు బరువుగా పడుతున్నాయి గోపాలానికి-స్కూలుకి వెళ్ళడం అతని కెందుకో ఇష్టంలేకుండా ఉంది.

తలెత్తి ఆమె ముఖంలోనికి చూశాడు. ఆమె రోజూలానే ఏదో తీవ్రంగా ఆలోచిస్తోంది.

ఏమిటో అంత ఆలోచన! ఈమధ్యనే ఈవిడ కీ ఆలోచన ఎక్కువైపోయింది. ఆ కొత్తమాష్టా రొచ్చినప్పటినుంచీ ఈవి డిలా మారిపోయింది. చిల్లంగి పెట్టేడేమో - ఈ చిల్లంగివాళ్ళు శ్మశానంలో రాత్రులు తిరుగుతారుట! అమ్మో! ఆ చిల్లంగివాడితో కావిడ మాట్లాడ్డమే - శ్మశానం అంటేనే భయమేస్తుందే - అందులో దెయ్యాలూ, భూతాలూ అవీ వుంటాయి - చచ్చిపోయిన నూర్ గాడు కూడా అక్కడ దెయ్యమై యుండాలి. బ్రతికున్నప్పుడు కాయితాల మీద రకరకాల దెయ్యాల బొమ్మలు వేసి తనదగ్గర పలక పుల్లలు, డబ్బులు జడిపించి గుంజుతూవుండేవాడు.

# ★ చిల్లంగి ★

ఓ దెయ్యాన్ని చూస్తే బాగుంటుంది. కాని ధైర్యం ఉండొద్దూ? కొత్తమాష్టార్ని చూపించమంటే? చిల్లంగివాళ్ళతో మాట్లాడమా? అమ్మో! కాని అతడు భయం కలిగిస్తూ ఉండడే – భయం వెయ్యకపోయినా – ఛీ! అతనితో మాట్లాడ్డు తను. అతనంటేనే అసహ్యం వేస్తుంది. మంచివాడు కాదు. ఆవిడకి చెప్పాలా మాట – అతనితో మాటాడొద్దని చెప్పాలి – చిల్లంగి పోవడానికి కావలిస్తే నూరు నాన్న ఖాదరు సాయిబు ఇట్టే పోగొట్టిస్తాడు – అతనిని తీసుకురావడం తనది పూచీ. ఆవిడ 'ఊఁ' అంటే ఏ పనన్నా ఇట్టే చేసేస్తాడు తను – అసలు ఖాదరు సాయిబు దెయ్యాల్ని పట్టి వాటిని మాట్లాడిస్తాడు. వాళ్ళింట్లో మనుష్యుల బుర్రలు వరసగా దండెలు గుచ్చి ఉన్నాయిట! అతనికి కాళికాదేవి ప్రత్యక్షమయిందిట కూడాను. సంకోచిస్తూ అఖరికన్నాడతను—

"అమ్మగారూ?"—

ఆవిడంది ఆత్రంగా – "ఏంరా– గోపీ."

"మరేం – మన కొత్తమాష్టారు మంచివారేనండీ?"

ఆవిడ పకపక నవ్వి అంది – "చాలా మంచివారు. ఏం? నిన్నేమన్నా అన్నారా?"

కాదన్నట్టు తల ఊపి అన్నాడు గోపాలం.

ఏమీ అర్థంకాలేదీవిడకి. అసలు చిల్లంగి సంగతే తెలీదు. ఎలా తెలుస్తుంది– తెలీకుండా చిల్లంగి పెట్టేస్తారు ఈ చిల్లంగి వాళ్లు. ఓసారి చిల్లంగి దొరకర్తె దొరికిపోవడం జ్ఞాపకమొచ్చిందతనికి. ఖాదరు సాయిబు వెంటనేవచ్చి దానిముందు రెండు పళ్ళా విరక్కొట్టి, మంత్రంవేసి పాతిపెట్టి దాన్నొదిలీసేడు. ఈ మాష్టారుకీ అలా చేస్తే తీరిపోతుంది.

ఆవిడతో తనున్నప్పుడు ఎందుకో అలా చూస్తాడు తనవేపు. తనక్కడ ఉండడం ఇష్టం లేనట్టు – లేక తనకే......తనకా! అహఁ! బ్రహ్మదేముడు రావాలి తనసంగతి తెలీదు కాబోలింకా. చిన్న చెల్లి నడుగుతే చెప్తుంది. ఓసారికొట్టిన లెంపకాయ. మజా ఈజన్మలో మరచిపోదు. పైగా ఖాదరు సాయిబు తనకు బాగా తెలుసు–తన దగ్గరా పీడి ఆటలు.

కాని ఇంకా ఏదో అనుమానం ఉండిపోయిందతనికి. అది తీర్చుకొనే దాకా అతని మనస్సుండబట్టలేదు. నడుస్తూనే అన్నాడు.

"అమ్మగారూ– మరి కొత్తమాష్టారు మన వీధిలో దిగేరుకదా – అలా అక్కడే ఉండిపోతారాండీ?"

ఇంకోసారి ఆవిడ నవ్వి అంది – "ఏంరా గోపీ. ఆ మాష్టారంటే ఎందుకు నీ కంత ఇదీ?"

ఆవిడమాట లిష్టపడలేదు గోపాలానికి. అతని కనుమానం వేసింది. ఆవిడ కామాష్టారంటే ఇష్టమున్నట్టుంది. నిజంగానే చిల్లంగి పెట్టేసేడీవిడకి–ఈవిడకి నిజంగా తెలీదు–చెప్పాలీవిడకి–ఎంత సాయమన్నా చేస్తాడు తను–అమ్మవారికి కావలిస్తే దండం పెట్టుకుంటాడు. చిన్న కోడిపిల్లనిస్తే. అంతా తీరిపోతుంది.

ఆమె దగ్గరగా నడిచి ఆమెకు తగుల్తూ నడవసాగాడు గోపాలం. ఆమె కాళ్లు రెండింటినీ పెనవేసుకుంటే బావుణ్ణనిపించింది.

మగతగా ఆలోచిస్తున్న అతనికి వెనక దూరంగా చెప్పుల చప్పుడు లా వినిపించింది –తిరిగి చూశాడతను– కొత్తమాష్టారు! తమని కలుసుకోనేందుకు గబగబా నడుచుకొస్తున్నాడు.

గోపాలం ముఖం వాడిపోయింది. ఆవిడ కూడా తిరిగిచూసింది. వెంటనే ఆగిపోయిందామె–చిన్న నవ్వు నవ్వుతూ అతను దగ్గరగా వచ్చాడు.

"ఏం? ఇంత వేగం వెళిపోతున్నారు. ఇంకా వేళుందికదా?" ఆమె నవ్వి అంది. "కాస్తముందుగా వెళ్తే విశ్రాంతి తీసుగోవచ్చు – చూడండీ ఈ ఎండలో వెళ్లడం"

అతనేదో మాటాడబోయి అనుమానంగా గోపాలంవేపు చూశాడు.

గోపాలం వెంటనే ఇది కనిపెట్టాడు. అతని మనస్సు ఆ మాష్టారిమీద అసహ్యంతో నిండింది. ఈ తచిల్లంగా వాడు–దెయ్యాలవాడు! మంత్రాలువేసి ఆవిణ్ణి మార్చేసేడు.

అతనంటున్నాడు–"నిన్న సాయంత్రం ఒక్కణ్ణే అలా షికారుపోయేను. మీరిల్లు కదల్లేనట్టుంది. ఓ సారలా మంచిగాలి పీల్చడానికి వెళ్తే తప్పేమీ లేదుగదా?"

ఆమె అతనివేపు ఆదరంగా చూసి నవ్వి ఊరుకుంది.

రోడ్డుమధ్య సాగిపోయాడు గోపాలం.

ఆవిడ తిరిగి ఆశ్చర్యంగా చూస్తూ ఆగిపోయింది.

వెలవెలపోతున్న ముఖంతో అన్నాడు గోపాలం. "మొగం తిరుగుతోందమ్మ


పగులగొట్టుచున్న తలనొప్పియా?



సారిడన్‌ను పుచ్చుకోండి

దీనిలో యాస్పిరిన్‌గాని, మత్తు మందులుగాని లేవు–పుచ్చుకొన్నతరువాత విరుత్సాహపరచే లక్షణములు కలుగవు. సారిడన్ నొప్పిని పోగొట్టును!



**అబలసుధ**

స్త్రీల కుసుమ వ్యాధులు, అకాల బహిష్టు, ఋతుబద్ధము, ఋతుశూల, ఒడలునొప్పులు, తలనొప్పి, గుండెదడ, కాళ్లు లాగుట, మనస్థిమితము లేకపోవుట, నిద్రపట్టకుండుట, నడుమునొప్పులు, బలహీనత, మలబద్ధము, హిస్టిరియా మొ॥ హరించును.
సీసా రు. 3/- వి. పి. రు. 1/-
ఇండియన్ మెడికల్ హౌస్,
లక్ష్మీ టాకీసు రోడ్డు - విజయవాడ-2



**నపుంసక తైలం**

అంగవరములు బలహీనతచెంది చిన్నదైన తిరిగి యథాప్రకారమై పూర్తి సౌఖ్యమను భవించుటకు 48 ఏండ్లు ప్రఖ్యాతి చెందిన గ్యారంటీ మందు. 1 సీసా రూ 10/- లు. వి. పి. రూ 1-4-0
కావలసినవారు రు 1/4 ముందుగా పంపేది.
డా॥ రత్నం సన్సు మెడికల్ హాల్,
మలకపేటబిల్డింగ్సు, హైదరాబాదు-డక్కన్

గారూ-"

మాట్లాడుతూనే రోడ్డుమీద పడిపోయేడతడు బార్లా-

ఆవిడ పరుగునవెళ్లి అతన్ని ఒళ్లోకి తీసుకుంది. కొత్త మాష్టారు ఆశ్చర్యంగానూ కొంత విసుగ్గానూ చూస్తూ నిల్చున్నారు.

ఆత్రంగా పేరుపెట్టి పిల్చిందావిడ గోపాలాన్ని-గోపాలం మాటాడేడు. అతనికళ్లు వాడి, మూతలు పడుతున్నాయి - ఆమె తొందరగా లేచి, అతన్ని భుజాన వేసుకొని పెద్ద అడుగులు వేసుకుంటూ ఇంటివైపు నడిచింది.

కొత్త మాష్టారు ఏం చెయ్యడానికీ తోచక చూస్తూ నిల్చుండిపోయేరు.

ఆవిడ ఒంట్లో స్వర్గంలో ఉన్నట్టనిపించింది గోపాలానికి - తన జన్మలో ఎరుగని సంతోషం అనుభవించేడు - అతని మనస్సు విజయగర్వంతో నిండింది. ఇప్పుడు రానీ ఏ చిల్లంగివాడొస్తాడో. గోపాలందగ్గరా చిల్లంగి! ఏవో హాయిగా ఆలోచిస్తూ కళ్లు మూశాడతను.

* * *

దూరంగా ఆకాశంమీద ఏదో పక్షి వికారంగా అరుచుకుంటూ పోయింది.

ప్రక్కను పొదలో చిన్న చప్పుడు.

ఉడుత ఒకటి ఎగురుకుంటూపోయి దగ్గరున్న చెట్టెక్కింది.

చీకట్లో తుప్పలమధ్య ఊపిరి తియ్యకుండా కూర్చున్నాడు గోపాలం.

కొత్త మాష్టారిల్లు తలుపేసుంది. ఎక్కడా ఏ అలికిడీ లేదు.

ఎదురుగాఉన్న అమ్మగారిల్లు కూడా తలుపేసుంది. కాని లోపల దీపం వెలుగుతున్నట్టుంది.

చీకటి ఆకాశంమీద మెరిసే నక్షత్రాలను చూస్తూ కూర్చున్నాడతను.

చేతుల్నేదో రాసుకుపోయింది. ఉలిక్కిపడి ప్రక్కకు తప్పుకున్నాడు.

తూరుపుకొండ ఉదయించబోయే చంద్రుడి కిరణాలముందు నల్లరాతిసిలా ఉంది.

లెక్కలేని ఆ నక్షత్రాలను చూస్తూ ఉంటే అమ్మమ్మ ఎప్పుడో చెప్పే కథ జ్ఞాపకం వచ్చిందతనికి. ఎవడో రాజుండేవాడు - అతనికి రెండు సందేహాలుండిపోయాయి. ఆకాశంమీద ఎన్ని నక్షత్రాలున్నాయి, దేవుడెప్పుడూ ఏం చేస్తూ ఉంటాడు అని. ఎప్పటికీ సందేహం తీరకపోగా ఓనాడు మంత్రిని పిలిచి వాటికి సందేహం నాలుగు దినాల్లోగా చెప్పమన్నాడు. లేకపోతే తలపోతుందన్నాడు. మంత్రికి పాపం ఏం చెయ్యడానికీ తోచలేదు. ఐతే అతని కూతురు చాల తెలివైంది. తండ్రి దిగులుకి కారణం తెల్సుకొని ఓస్సి ఇంతేనా అంది. ఆఖ్రరోజున తండ్రిని పిల్చి ఏదో రహస్యంగా చెప్పింది. ఐదో రోజున మంత్రి రాజుదగ్గరకి వెళ్లేడు. "ఏం మంత్రీ చెప్పగలవా" అన్నాడు రాజు. "చిత్తం" అన్నాడు మంత్రి. దేవుడేం చేస్తాడన్న దానికి జవాబుగా మంత్రి రాజుని తను చెప్పినట్టు చెయ్యమన్నాడు. తన బట్టలు రాజుకిచ్చి రాజు బట్టలు తను వేసుకొని సింహాసనం ఎక్కి కూర్చున్నాడు. దేవుడదే చేస్తాడన్నాడు. రెండో ప్రశ్నకి జవాబుగా ఓ బస్తాడు ఇసుక తెచ్చి ఒక్కొక్క రేణువే లెక్కపెట్టుకోమన్నాడు.

గోపాలానికి నవ్వొచ్చింది. ఆశ్చర్యమూ వేసింది. అంత తెలివే తనకుంటే ఈపాటికి తనూ ఓ పెద్ద ఏదో ఐపోను.

దూరంగా చప్పుడయింది. పాదాల చప్పుడు. ఇద్దరు వ్యక్తులు నడుచుకొస్తున్నారు రోడ్డుమీద.

గోపాలం మరీ పొదలచాటుకి పోయేడు.

ఇద్దరు వ్యక్తులూ దగ్గర పడ్డారు.

అతడు గుర్తుపట్టేడు కొత్త మాష్టార్ని, అమ్మగార్ని. అతని ముఖకవళికలు పూర్తిగా మారిపోయేయి. ముఖం ఎర్రబారి పెదాలు వణకసాగేయి. మరీ ఊపిరి బిగపట్టి కూర్చున్నాడు.

కొత్త మాష్టారి మాటలు వినిపిస్తున్నాయి-

"సాధువుగా వాడుకుంటే నా జీతం మనిద్దరికీ సరిపోవచ్చు-దానికోసం అంత బెంగందుకు-పిచ్చిదానా ఉన్నావు."

ఆవిడ ఇంటిముందు ఇద్దరూ ఆగిపోయేరు మాట్లాడకండా. అతడామె చేతుల్ని తన చేతుల్లోనికి తీసుకున్నాడు. ఆమె తలదించుకొని నిల్చుంది. మౌనంగా కొద్ది నిముషాలు నిల్చొని ఇరువురూ విడిపోయేరు. కొత్త మాష్టారు తన ఇంట్లోకి పోయేరు.

గోపాలం ఒక్కసారి లేచి తిరిగి కూర్చుండిపోయేడు ఏదో ఆలోచిస్తూ - అతని ఒళ్లంతా జ్వరం వచ్చినట్లు ఒకేలా వణుకుతోంది. అతని కుడిచేయి వణుకుతూ జేబులోకి వెళ్ళింది-ఆ లేతకళ్ళు భయంకరంగా మారేయి - నిప్పుపెట్టెను పట్టుకొని జేబులో దూరిన చెయ్యి బయటకొచ్చింది- దగ్గరగా దాన్ని పరిశీలించి చూశాడతను - కంపిస్తూనే పెట్టె తెరిచి ఒక పుల్ల తీసి సందేహిస్తూ అంచుమీద కొట్టేడతను. 'భస్సు' మని అంటుకొంది పుల్ల. ప్రపంచమంతా వెలుగుతో నిండిపోయినట్టయిందతనికి. చాలా భయం వేసింది. ఊది ఆర్పేసేదుమంటని వణకే చేతులలోనుంచి పెట్టె జారి నేలపడింది.

మంత్రముగ్ధుడిలా కొత్త మాష్టారింటిని చూస్తూ కూర్చున్నాడతను.

చంద్రుడు బాగా పైకొచ్చాడు. ఆ కాంతిలో గోపాలం ఒళ్ళు ఒక నీడలా, నేలమీద ఒక మచ్చలా ఉంది.

దూరంగా అడవిలో ఒక ఆవు ఎలుగెత్తి అరుస్తోంది.

ఒక్కసారిగా లేచాడు గోపాలం. అతని కళ్ళంట నీళ్లు కారుతున్నాయి. ఆవేశంతో ఆ ఇంటిని చూస్తూ మెల్లగా పెదవుల క్రింద అనుకున్నాడు. "చిల్లంగి"-ఆ మాట లంటూ పొదల్లోనుంచొక్క గంతువేసి సత్తువ కొలదీ పరిగెత్తుకుంటూ పోయాడా చీకట్లో.

* * *

పెద్దన్నాయి దొరగారిలా, ఓ చిన్న టోపీ, నల్లటి కళ్ళద్దాలూ అవీ పెట్టుకొని


# అతిమూత్రవ్యాధి

## వారం రోజులలో

## నెమ్మదించును

మూత్రంలో అధికంగా చక్కరపోవుట అతిమూత్రవ్యాధి అంటారు (Diabetes) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధిఅంటే, దీని పాలబడినవారు అరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్సులిన్ ఇన్జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్జెక్షన్ల గుణము వున్నంతకాలం మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రం బయలు వెడలటము, దురద మొదలైనవి. ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటం వల్ల వేనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రంలో చక్కెర తగ్గించి అత్యధికమూత్రం గూడ నివారిస్తుంది. మూడు రోజుల తరువాత మీకు బాగా తేలిక యిస్తుంది. దీనికి పథ్యం లేదు. ఇన్జెక్షన్లు అవసరం లేదు, ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు

ప్యాకింగు పోష్టేజి ఉచితము

వీనస్ రిసెర్చి లేబరేటరీ,


పోష్టుబాక్సు నం. 587, కలకత్తా (A. P. W)

# ★ చిల్లంగి ★

చప్పుడు లేని కాళ్ళతో శేషగ్గారితో నడుస్తూ వెళ్ళి లాభంలేక ఏదో శపథాలు పలుకుతూ చలపకాళ్ళు పైకి తీసి వ్రేళ్ళతో ఆడిస్తూ తలదించుకొని వెళ్ళిపోయాడు.

రోడ్డుమీద నిల్చొని సర్వజ్ఞరావు సుబ్బమ్మ రెండు దవడలూ గట్టిగా నొక్కుకొని, మూతివిరిచి, తలమీద పైను కంచ పట్టుకొని గబగబ ఎక్కడికో చాలా తొందర వార్తల్ని మోసుకుంటూ నడుచుకుపోయింది.

దూరంగా వారికి మైసయ్య కరణంగారి ఆవుదూడ వెంట పరుగులెత్తుతున్నాడు దానిని పట్టుకోటందుకు.




గదిలో నలుగురైదుగురిలా మనుష్యులున్నారు.

ఇంకా బాగా ప్రొద్దెక్కలేదు. సూర్యుడి ఒక కిరణం గది చూరులోనుంచి సందు చూసుకొని వచ్చి పులకమంచం ప్రక్కని పడుతోంది.

పులకమంచంమీద పడుకున్న అమ్మగారిముఖం నిశ్చలంగా చూస్తూ తలప్రక్క నేలమీద కూర్చున్నాడు గోపాలం.

ఆవిడ చీరనుంచి లేలికైన మల్లెపువ్వుల వాసన మంచులా చల్లగా గదిని నిండింది. వాయిలుచీర ఇస్త్రీ మడతలు చెక్కుచెదర కుండా తీర్చి దిద్దినట్టున్నాయి. ఆమె ఒళ్లంతా పొంగినట్టుండి కడుపువద్ద ఒక గుట్టలా ఉంది. ఆమె ముఖం ఎప్పట్లానే తెల్లగా అందంగా ఉంది. కళ్ళకున్న కాటుక నీరుకారడం వల్ల చెదిరి చెక్కిళ్ళమీద మరకను చేసింది. శుభ్రంగా దువ్వుకున్న తల - పెదవులమీద జాలిగా చిరునవ్వు-

అరవిందం మాస్టారు ఉదయంనుండి చాల హడావిడిగా ఉన్నారు. అతని ఖద్దరు లాల్చీ, బుజంవద్ద ఆరంగుళాల కన్నంతో ఎటో పోతానంటూ చెదిరి పోతోంది. ఆఖరికి చిరాకెత్తి కాబోలు అది పోకుండా, తానే దానిని పైకి లాగి నడుముకు చుట్టాడు. అతని బాధనురేమీ లేదు కాని అన్ని వంపులతోనూ అంతా కళాపూరితంగా పెరిగి, పోషించ బడుతున్న తన అందమైన ఒంటికి ఎక్కడ కన్ను తగులుతుందోనని, వినా ఆఖరికి తెగించేడు.

అరవిందం మాస్టారి సంగతి ఆ ఊళ్లో అందరికీ తెల్సిందే. ఎక్కడ్నించో గాల్లోంచి వచ్చిన ఆయన జీవితంలోని చిన్న కథలాటి ఒక విశేషాన్ని ఆ ఊళ్ళో చాలామట్టుకు చిన్నలూ, పెద్దలూ పైకి కాపోయినా లోలోపల ఇప్పటికీ నమ్ముతారంటే ఆశ్చర్యంకాదు. అలా అని ఒకరూ దాని సత్యాసత్యాన్ని ఆయనతో ముఖాముఖీ మాట్లాడి తెలుసుకునేందుకు ఒడిగట్టలేదు. రూఢి అని స్థిరపడిపోయిన ఒక సంగతిని కాదనిపించుకుని, దానితో కట్టుకున్న ఊహా సౌధాల్ని కూల్చుకొని బాధ పడడం ఎవరికీ ఇష్టంలేక అయిఉండొచ్చు. ఇంతకీ అది నిజమే అయి ఉండొచ్చు, అది ఆ ఊళ్లో జరిగిందికాదు. అందుకే మరింత నమ్మడాని కవకాశం. అసలు వీళ్లు పూర్వం కాశ్మీరులో ఉండేవారుట. అందుకే తలనెరిసి, ముఖం ముడుతలు పడ్డ ఆదేశపు సాంప్రదాయం అతనిలో కనిపిస్తూ ఉంటుందిప్పటికీ, అతని చరిత్రలో నమ్మకం ఉన్నవాళ్ళకి ముఖ్యంగా.

అసలు జరిగిన సంగతేమిటంటే ఈయనింట్లో ఓనాడో దొంగపడ్డాడుట. దొంగ వచ్చేసరికి చప్పుడై ఈయన పెద్దకొడుకు లేచి కేకవెయ్యబోయేడు. వెంటనే ఆ దొంగచేతిలో ఉన్న కత్తితో ఆ కుర్రాణ్ణి చంపేసేడు. ఇంతలో మాస్టారికి కూడా తెలివొచ్చింది. అతను కళ్లు విప్పేసరికి ఇంకేం ఉంది. దొంగమాత్రం పారిపోతున్నాట్ట అప్పుడే. దొంగని పట్టుకోలేదుకాని గుర్తు పట్టేడట. ఆ దొంగ వాళ్ల పనిమనిషేన! కాని మాష్టారొక్కపిట్టతో కూడా చెప్పలేదు దొంగవరో!

వీధిలో ముగ్గురు మాష్టర్లు వెదురుబద్దలు చీల్చి వేగం వేగంగా కట్టె తయారు చేస్తున్నారు. ఇంకో ఆయన పిడకలు ముక్కలు గావించి నిప్పువేసిన కుండలో పేరుస్తున్నాడు.

కొంత దూరంలో హెడ్ కొన్స్టేబులు సోమనాథం పచారు చేస్తున్నాడు బీడీ కాలుస్తూ.

అరవిందం మాస్టారు బయటకొచ్చారు - రాగానే అతని కంటబడింది ఖాకీ బట్టల్లోని సోమనాథం - అంత గొప్పాయనకూడా అతన్ని చూడగానే చెమట్లు కార్చుకున్నాడు. అక్కడినుంచే వంగి ప్రణామం చేసి జారిపోయే కచ్చ సరిచేసుకుంటూ హెడుగారి వేపు పరుగుతీశా రాయన. గౌరవాన్ని స్వీకరిస్తూ ఆ ఖాకీబట్టల్లోని ఆయన చాలా హోదాగా తల ఊపేడు చిన్న చిరునవ్వు కూడా విసుర్తూ.

ఇద్దరూ ఏదో ఏదో చాలా చాలా మాటాడుకున్నారు, గట్టిగా, మెల్లగా నవ్వుతూ - ఆఖరి కతడూ మాష్టారూ కలిసి దడి ప్రక్కకి వెళ్లేరు.

పెద్దన్నాయి, అరవిందం మాష్టారు గది హడావిడిగా ప్రవేశించడం గోపాలం గమనించలేదు.

అప్పుడే బాగా ప్రొద్దెక్కింది. నడుమున కున్న లాల్చీకూడా లాగి పారేశారు మాష్టారు.

మంచంమీద చేతులాన్చి ఆవిడ ముఖంలోనికి చూస్తూ కూర్చున్నాడు గోపాలం.

పెద్దన్నాయి, కాళ్లు రెండూ ఎడంగా ఉంచి నిల్చొని, లాల్చీ రెండు చేతులా పైకి మడిచి గోపాలాన్నొక్క పోటుగా మీద కెత్తేడు. అంత మీదనుంచి గోపాలం క్రిందపడ్డాడు - పెద్దన్నాయి పెద్ద కేకేసి మీద కెగిరేడు. అతని మండనుంచి రక్తం ఒకే ధారగా కారుతోంది. గోపాలాన్ని మెత్తటి జోడుతో ఒక్కతాపు తన్ని వీప

ఇంగ్లీషులో తిట్టుకుంటూ గబగబా బయటకు పోయే డతను.

అంతా తనకు తెలుసునన్నట్టు ముఖం పెట్టి, ఒక సాధువులా వెళ్ళి గోపాలం ప్రక్కని చతికిలపడ్డారు అరవిందం మాష్టారు. ముగ్గురు మాష్టర్లూ కట్టె పూర్తిచేసి వచ్చి ఆయన వెనుక నిల్చున్నారు.

అరవిందం మాష్టారి చెయి గోపాలం తలపైని పడింది మెల్లగా నిమురుతూ - ఏదో చాలా కష్టమైన పని నెత్తిన వేసుకున్నట్టు ముఖం పెట్టి మెల్లగా గోపాలాన్ని సంబోధించేరు కాస్సేపయాక.

"నాయనా!"

గోపాలం మాట్లాడలేదు. ముఖమైనా అతని వేపు తిప్పి అతని వయసుకిచ్చే గౌరవం నిలబెట్టలేదు. జీవితంలో ఎన్నో ఒడుదుడుకు లెదుర్కొన్న అతడు ఇది పట్టించుకోకపోవడం ఆశ్చర్యంకాదు. పైగా అతని ముఖాన వైరాగ్యం పొందినవానిలా చిరునవ్వు వెలిసింది. తల నిమురుతూనే గంభీరంగా అన్నారు. "నాయనా! అమ్మ పిలుస్తోంది."

ఈసారి నిజంగా ఆ ముసలాయనకి తీరని అవమానమే. వెనుకనున్న మాష్టర్లకైనా అలా వినిపించింది. మాట్లాడకపోవడం అటుండగా అతని చిన్నవ్రేళ్లు ఆమె తలలోనికి వెళ్లేయి.

ఇంక ఇది సహించరానిదే. కొడుకుని చంపేసినా మాష్టారూరుకుందురేకాని, తన హితోపదేశాల్ని ఎవరన్నా పెడచెవిని పెట్టడం ఆయన సహించలేని పని. ఇది వెనకనున్న వాళ్ళ మనసుల్లో పుట్టిన అనుమానం.

మాష్టారు గోపాలం తలమీంచి చెయ్యి తీసేరు. అతని ముఖం వాడి ముడుతలు పడ్డ కనురెప్పలు కొమ్మగిల్లేయి.

మాష్టారు లేచి ఏదో సన్న చేసేరు. అంతా కలిసి ఆమెను లేవనెత్తేరు. గోపాలం లేచి ఆమె తలదగ్గర నిల్చున్నారు.

అంతా పూర్తయింది. అరవిందంమాష్టారు నిప్పు పట్టుకున్నారు. ముగ్గురు మాష్టార్లూ ఇంకో పైఆయనా కొమ్మలదగ్గర నిల్చున్నారు.

ఎదురుగా ఉన్న మాష్టారిల్లు బార్లా తెరిచి ఖాళీగా ఉంది.

దూరదూరంగా అక్కడక్కడ పిల్లలు నిల్చొని ఆత్రంగా చూస్తున్నారు.

పైడయ్య దూడ రెండు చెవులూ పట్టుకొని లాక్కెళ్తున్నాడు కరణంగారి ఇంటికి.

సుబ్బమ్మ తిరిగి ఇంటికి పోతూ నెత్తిమీది కొంగు ముఖంమీదికి లాక్కుంది.

"హరి! హరి!" అన్నారు అరవిందం మాష్టారు. కొమ్మల దగ్గరున్న నలుగురూ హరినామస్మరణ చేసేరు.

కట్టె మీదికి లేచింది. నడక ప్రారంభమైంది. ముందు అరవిందం మాష్టారు అతన్ననుసరిస్తూ గోపాలం, వెనుక భుజాలమీద తేల్తూ కట్టె.

దూరంగా మామిడితోటలో కోయిల తియ్యగా పాడుతోంది.

గాలికి రోడ్డుప్రక్కనున్న దేవదారు చెట్లాకులు రాలుతూ చప్పుడుచేస్తున్నాయి.

సూర్యుడు నెత్తిమీద కొచ్చేడు. ఎండ తీవ్రంగా ఉంది.

ఇసుకలో కాళ్ళశబ్దం—అందరు చేసే "హరి" శబ్దం.

గోపాలం తలదించుకొని నడుస్తున్నాడు. చింతచెట్టు దగ్గరకొచ్చింది. దాని నీడ ఒక పెద్ద మచ్చలా రోడ్డుమీద పడుతోంది.

గోపాలం అడుగుల వేగం తగ్గించేడు. చెట్టునీడలోనికి వెళ్ళాక తలెత్తి చూశాడతను. నల్లకాకులు రెండు గ్రద్దనొకదాన్ని వెంబడిస్తూ అరుచుకుంటూ పోతున్నాయి.

అంతా ఒక్కసారాగారు. మాష్టర్లు భుజాలు మార్చుకున్నారు. నడక తిరిగి ప్రారంభమైంది.

ఊరు పొలిమేర దాటింది గుంపు. పాములా వంకలు తిరుగుతూ కొద్దిదూరాన కానొస్తోంది నది. దాని ఇరుప్రక్కలా ఇసుక తిన్నెలు పౌడరు పూసుకున్న ముఖాల్లా ఉన్నాయి.

నది అవతల ఒడ్డున ఎవరూ తోడు లేకండా ఒక శవం కాలిపోతోంది.

నది దగ్గరైంది. ఇసుక దిబ్బలమీద నడక ప్రారంభమైంది. కాళ్లు కూరుకు పోతున్న ఇసుకలో వేగం తగ్గింది. నిప్పులమీద నడుస్తున్నట్టుందందరికీ-

గోపాలం తల ఎత్తకుండా నడుస్తున్నాడు.

ఇంత వేడిలోనూ కట్టెనుంచి సెంటు వాసన మాష్టర్ల ముక్కులకి తగుల్తూ తచ్చాంతి చేస్తోంది.

నది ఒడ్డున రెండుమూడు ఓడలు తలక్రిందులుగా పడుతున్నాయి. రాబోయే వర్షాల్లో ఉపయోగానికి వాటికి మరామత్తు జరుగుతోంది.

కాళీగా వచ్చిన వలని నీటిలోనికి విసురుతున్నాడో జాలరి యువకుడు.

నలుగురైదుగురు పిల్లలు దిగంబరులై నీట్లో ఈతకొట్టడానికి బ్రహ్మప్రయత్నం చేస్తున్నారు.

ఇసుకలో కాళ్ళకేదో గట్టిగా తగిలి ఆగిపోయాడు గోపాలం. గుంపు ముందుకు సాగిపోయింది.

ఒకరు: (విదేశీయునితో) మా పూర్వులు తొమ్మిది గజముల చీర నేసి అగ్గిపెట్టెలో పెట్టేవారు!

విదేశీయుడు :- మీ పూర్వులు అంత మొరటు వారా?

ఆయన :- ఎందుకూ?

విదేశీయుడు:- కాకుంటే? అంత పెద్ద అగ్గిపెట్టెలు చేసుకుంటూరా!

కె. యం. స్వామి నెల్లూరు.

కాలుకి తగిలిన వస్తువకోసం ఎంతో తీక్షణంగా అన్వేషణ ప్రారంభించేడతను. ఒక గజం దూరాన ఇసుకలో పాతుకొని ఒకఎముక దానికంటుకొని రెండు తెల్లటిపళ్లు కానొచ్చేయతనికి. వాటినందుకొని ఎంతో తీక్ష్ణంగా పరీక్షచేస్తూ నిల్చున్నాడతను. రాను రాను అతని ముఖం వికసించింది. చెక్కిళ్లెర్రబారి పెదాలు వణకేయి. ఆ ఎముక ముక్కని గట్టిగా రెండు చేతులతోనూ నొక్కి పట్టుగొని గుంపువేపు పరుగు తీసేడతను.

గుంపు నది దాటుతోంది. ఏటి మధ్యకు వెళ్ళారంతా. అప్పుడే నీరు అందరికీ మొల వరకూ వచ్చింది.

నదిలోనికి పరుగు తీశాడు గోపాలం. ఐదు గజాలదూరం పోగానే నీరు పీకవరకూ వచ్చింది. చేతులు రెండూ పైకెత్తి ఆ నీటి ప్రవాహంలో ఆగిపోయాడతను.

గుంపు ఏరు దాటి అవతలి ఒడ్డుకి పోయింది. గోపాలం పెదవులు చెప్పలేని సంతోషంతో వణుకుతున్నాయి. నదిలోని ఇసుక అతని పాదాల్ని క్రిందికి లాగేస్తోంది.

ఉన్నట్టుండి, తన కుండే శక్తినంతా గొంతుకలో వినియోగించి అరిచేడు గోపాలం.

"అమ్మగారోయి! అమ్మగారూ! ఇంకొచ్చేండి - ఇంక ఒచ్చేండమ్మగారూ - ఇవిగో పళ్ళు - చిల్లంగిమాష్టారు పోయేరు - ఇవిగో రెండు పళ్లు. అమ్మగారోయి"—

గోపాలం కేకలు విననట్టు నది అవతలి ఒడ్డున కట్టెమీద సుఖంగా నిద్రపోతూంది అమ్మగారు. ★